నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

ఆర్. రాంరెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ లోని వరంగల్ జిల్లా కాజీ పేటలో 1975లో నిర్వహి ంచిన యూటీఎఫ్ వ్యవ స్థాపక సదస్సులో ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా నుంచి వెళ్లిన ఏకైక వ్యక్తిగా ఆర్.రాంరెడ్డి గుర్తింపు పొందారు.ఆ తర్వాతే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో యూటీఎఫ్ సంఘంను ఆవిర్భ వించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో యూటీఎఫ్ ఉద్య మాన్ని బలో పేతం చేయ డంలో ఆయన కీలక పాత్ర పోషించారు.



క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పట్టణం మొదలుకొని వివిధ రకాల క్రీడలలో యువతను రాణించేందుకు ప్రజా ప్రభుత్వం క్రీడారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుందని తెలంగాణ ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల కొత్వాల్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో సీఎం కప్ 2024 కబడ్డి రాష్ట్రస్థాయి బాలబాలికల ఫైనల్స్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు అన్నివిధాలా సౌకర్యాలు కల్పించి క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గత వారం రోజులుగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కబడ్డి క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా తన ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఒలంపిక్స్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, కార్యదర్శి కురుమూర్తి గౌడ్, డివైఎస్‌ఓ శ్రీనివాస్, చిన్న వీరయ్య, పాపారాయుడు పాల్గొన్నారు.

నేడు హైకోర్టు మాజీ న్యాయమూర్తి రాక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎస్సీ ఉపకులాల అధ్యయనం కోసం తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్‌షమీం అత్తర్ మంగళవారం వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఒక ప్రకటనలో తెలిపారు.11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా నుండి ఉప కులాలు వర్గాల పై సంబంధిత ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు.

నేడు జడ్చర్ల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- మండలాధ్యక్షుడు రాంచంద్రయ్య

నవతెలంగాణ-నవాబ్‌పేట



నేడు మండల కేంద్రంలో నిర్వహించే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల నేత జడ్చర్ల ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నవాబ్ పేట మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అభిమాన నాయకుడని కొనియాడారు.

విద్యార్థుల చదువుల్లో తల్లిదండ్రులు పాత్ర కీలకం : ప్రిన్సిపాల్



నవతెలంగాణ -మహమ్మదాబాద్

విద్యార్థులు చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర కీలకమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపన్యాసకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన సమావేశానికి హాజరైన తల్లిదండ్రులతో మాట్లాడారు.చదువు విషయంలో తల్లిదండ్రులు తీసుకునే జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు.రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తల్లిదండ్రులు సహకారం ఏ విధంగా ఉండాలో తల్లిదండ్రులకు వివరించారు.ఈ వార్షిక పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకే రోజు కాకర్ల పహాడ్ లో రెండు ఆత్మహత్యలు

నవతెలంగాణ- నవాబ్‌పేట



ఒకే రోజు రెండు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో తీవ్ర కలకలం సృష్టించింది.సంఘటన సంబంధించిన వివరాలు ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన చాకలి అంకిత (18) ఆదివారం ఉదయం ఇంట్లో ఉరివేసుకున్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటా హుటిన జిల్లా ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లిగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని అట్టి విషయంపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా అదే గ్రామానికి చందు కుమార్ (20) అనే యువకుడు ఆదివారం రాత్రి సమయంలో ఆ గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆ గ్రామంలో మరో ఆత్మహత్య కలకలం సృష్టించింది అని గ్రామంలో ఒకరినొకరు గుసగుసలాడుకుంటున్నారు.ఈ ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇరువురు కుటుంబ సభ్యులు అలగలగా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు అని ఎస్సై విక్రమ్ తెలిపారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

పేద ప్రజలకు అండగా ఉంటా

- కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్

నవతెలంగాణ- మిడ్జిల్



ఆపదలో ఉన్న పేద ప్రజలందరికీ అండగా ఉంటానని కాంగ్రెస్ మండల నాయకులు గడ్డల విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన మహ్మద్ మజీద్ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గడ్డల విజయ్ కుమార్ సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులతో కలిసి మృతుని పరామర్శించారు . మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పేద కుటుంబాలకు అండగా ఉండాలని ఉద్దేశ్యంతో మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో వాడ్యాల గ్రామ కాంగ్రెస్ పెద్దలు మాదారం మల్లయ్య,ఎం.డి జహీర్,అబ్దుల్ సమద్, సలీమ్, పాషా,మాదారం బస్వరాజ్,గడ్డల సాయికుమార్, మంగలి రమేష్, రామాచారి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల వితరణ

నవతెలంగాణ జడ్చర్ల



జడ్చర్ల బీఆర్ఆర్ క్రికెట్ జట్టుకు క్రీడా దుస్తులు వితరణ ఈనాడు ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనడానికి వెళ్తున్న డా.బీఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల క్రీడాకారులకు ఫ్లై వాక్ అసోసి యేషన్ అధ్యక్షులు, కళాశాల పూర్వ విద్యార్థి కాల్వరామిరెడ్డి క్రీడా దుస్తులు అందజేశారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో మిడ్జిల్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ -మిడ్జిల్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ రాష్ట్రస్థాయిలో ఈనెల 27 28వ తేదీలలో హైదరాబాదులోని యూసఫగూడ ఇండోర్ స్టేడియంలో నిర్వహించినసెయింట్ మేరీ హై స్కూల్ విద్యార్థి ఆలీషా, తబషుం కాంస్యం పతకాలు సాధించారని కరాటే మాస్టర్ మహమ్మద్ గౌస్ తెలిపారు. రాష్ట్రస్థాయికి పోటీలలో గెలుపొందిన విద్యార్థిని అభినందించారు. ఈ విద్యార్థులు జీకే మాస్టర్ షోటో కాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు.సెయింట్ మేరీ హై స్కూల్ కి చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి లో పథకం సాధించడం చాలా గర్వకారణమని కరస్పాండెంట్ జోసెఫ్ తెలిపారు.ఈ విద్యార్థులను సెయింట్ మేరీ స్కూల్లో ప్రత్యేకంగా యాజమాన్యం వారికి పథకాలు సర్టిఫికెట్లు అందజేశారు.

కేంద్ర హోం శాఖ మంత్రి నుంచి

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కిల్లె గోపాల్ ,సీపీఐ జిల్లా నాయకులు పరమేశ్వర్ గౌడ్,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి రామచందర్
- తెలంగాణ చౌరస్తాలో నిరసన

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చెయ్యాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కిల్లె గోపాల్ ,సీపీఐ జిల్లా నాయకులు పరమేశ్వర్ గౌడ్,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి రామచందర్ డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ చౌరస్తాలో వామపక్షల ఆధ్వర్యంలో నిరసన చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకార ప్రభుత్వ వ్యాఖ్యల పట్ల వామపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేసినట్లు వారు వెల్లడించారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యానం చేయడం దారుణమన్నారు. అమిత్ షా తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు. అదేవిధంగా ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అమిత్షా చేసిన అనుచిత వ్యాఖ్యలు వారి మనివాద ధోరణి బయట బట్టబయలైందని, అంబేద్కర్ పేరును ఉచ్చరిం చడమే నేరమన్నట్లుగా అసహనం ప్రదర్శిస్తున్నారని, బీజేపీ తన వక్రబుద్ధిని ప్రదర్శించుకుంటుందన్నారు. తక్షణమే అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 2024 లోకసభ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగంను మార్చి వేస్తామంటూ బిజెపి అగ్రనాయకత్వం బహటంగా ప్రకటించిందన్నారు. బీజేపీ అధికార అవసరాలకు తగ్గట్టు అబద్దాలకు పాల్పడడం, నాటి సావర్కర్ కాలం నుండి నేటి మోడీ అమిత్‌షా వరకు అలవాటైందన్నారు.. ఈ నేపథ్యంలోనే అమిత్‌షా అహంకార వ్యాఖ్యలు బయ టకు వచ్చాయని వారు విమర్శించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నల్లవెల్లి కురుమూర్తి ,రాజ్‌కుమార్ ,వరదగాలన్న ,ప్రశాంత్ ,భరత్ సురేష్, సీపీఐ ,సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు . వెంకటేష్, సాంబశివుడు, దేవదానం ,గణేష్, బాలు ,సిపిఐ నాయకులు భాషా తదితరులు పాల్గొన్నారు .



దళిత హెడ్మాస్టర్‌పై దాడికి ప్రజాసంఘాల నిరసన

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- టీపీఎస్కే జిల్లా కార్యదర్శి వి. కురుమూర్తి, నల్లవెళ్లి కురుమూర్తి
- జడ్చర్లలో కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

దళిత హెడ్మాస్టర్‌పై మతోన్మాదుల దాడికి నిరసనగా సోమవారం తెలంగాణ చౌరస్తాలో ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక, మహిళా ,యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిఎస్కే జిల్లా కార్యదర్శి వి. కురుమూర్తి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దళిత రాములు పై ఆర్ఎస్ఎస్, వి హెచ్పీ ,పరివార్ సంస్థల దాడిని తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన దోషులను అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయునితో విద్యార్థిని కాళ్ళ మొక్కించి దళిత హెడ్మాస్టర్ పై దాడి చేసిన దోషులపై కేసు నమోదు చేయాలన్నారు. అనంతరం డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆదిత్య మాట్లాడుతూ విద్యను అందించే గురువులపై హిందూ మతోన్మాదులు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఐద్వా ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కన్వీనర్ వి. పద్మ మాట్లాడుతూ దళితులు ఎస్సీ ,ఎస్టీ వెనుకబడిన తరగతుల వారిపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను తీవ్రంగా ఖండించారు. దళిత హెడ్మాస్టర్ రాములపై జరిగిన దాడిని అందరూ ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్న, వ్యవసాకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా నాయకులు ఏ రాములు ,సుమిత్ర, సుశీల, సిఐటియు పట్టణ కన్వీనర్ రాజకుమార్ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు .

జడ్చర్ల : ఉపాధ్యాయుని పై దాడికి పాల్పడిన వ్యక్తుల తీరును ఖండించాలని ఏఐఏడబ్ల్యు,యూకేవీపీఎస్,ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం , కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జడ్చర్ల మండల కేంద్రంలో గల సిగ్నల్ గడ్డ అంబేద్కర్ కూడలిలో నిరసన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



దళిత ప్రధానోపాధ్యాయుడు రాములుపై కులం పేరుతో దూషించి, భౌతిక దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా ఐఏడబ్ల్యుయు జిల్లా అధ్యక్షులు పోలే జగన్, కేవీపీఎస్ జడ్చర్ల మండల కార్యదర్శి పి నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పైన దాడి జరుగుతూనే మరోపక్క ఉపాధ్యాయుని పైన దాడి జరగడం యావత్ ప్రజానీకం సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. అటువంటి దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ,దళిత ప్రధానోపాధ్యాయుడు రాములు గారి పై జరిగిన దాడిని ఖండించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో కేవీపీఎస్ జిల్లా నాయకురాలు జి లక్ష్మీదేవి, మండల అధ్యక్షులు కే శంకర్, ఏఐఏడబ్ల్యుయు మండల నాయకులు పి సుందరమ్మ, అప్పల వెంకటయ్య, బొల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి : కలెక్టర్



నవతెలంగాణ -మహబూబ్ నగర్

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు లో ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావులతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (82) దరఖాస్తులు రాగా రెవెన్యూ, మహిళా,శిశు సంక్షేమ శాఖ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర శాఖలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధి కారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దర ఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు,ఆన్ లైన్‌లో మండల తహ సీల్దార్లు,ఎంపీడీఓలు,మున్సిపల్ కమిషనర్ లతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై మండలం లు, మున్సి పాలిటీల వారీగా సమీక్షించారు.జిల్లా లో ఇప్పటి వరకు దరఖాస్తుల పరిశీలన సరాసరి 74 శాతం ఉందన్నారు. సీసీ కుంట,గండీడ్ ,మహబూబ్ నగర్ మున్సిపాలిటీ, భూత్పూర్ మండలం లో దరఖాస్తుల సర్వే జిల్లా సరాసరి కంటే తక్కువగా ఉందని తెలిపారు.కొన్ని పంచాయతీ లలో 35 శాతం కంటే తక్కువగా సర్వే పూర్తి అయిందని తెలి పారు.ఆయా మండలాల ఎంపీడీఓలు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే లో వెనుక బడిన పంచా యతీ లలో ప్రత్యేక శ్రద్ధ కనబరచి సర్వే త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీఓలు ఐదు శాతం సర్వే సూపర్ చెక్ చేయాలని సూచించారు.ఎంపీడీఓలకు లాగిన్ లు కేటాయించినట్లు తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన పనులకు సంబంధించి స్రూటినీ అధికారి ద్వారా పరిశీలించిన బిల్లులు జిల్లా విద్యా శాఖ అధికారికి పంపించాలని ఎంపీడీ ఓలను ఆదేశించారు.ఈ సమావేశం లో జడ్పీసీఈఓ వెంకటరెడ్డి,డీఆర్‌డీఓ నర్సింహులు, అర్‌డిఓ నవీన్ పాల్గొన్నారు .

ప్రజావాణిలో ఫిర్యాదులు రాలేవు.: ఎంపీడీవో

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల కేంద్రము లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు హాజరు అయ్యారు కానీ ఏ ఒక్క శాఖకు సంబంధించిన ఫిర్యాదు అందలేదని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్నా మండల స్థాయిలో ప్రతి అధికారి సోమవారం ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని తమ సమస్యలను నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు.ఏ శాఖకు సంబంధించిన సమస్యలపై అయిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఏపీఎం జీవరత్నం ఏపీఓ జ్యోతి పంచాయతీ రాజ్ శాఖ, విద్యా శాఖ,విద్యుత్ శాఖ, అబ్కారీ శాఖ, పోలీసు శాఖ పౌరసరఫరాల శాఖ, మహిళా ,శిశు సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖ, మార్కెటింగ్ శాఖ సబంధించిన అధికారులు హాజరయ్యారు.



విద్యార్థి పోరాటాల వేగు చుక్క

- ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలతో కూడిన జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ.స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తుందని అన్నారు.1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడి, విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు.నాటి నుంచి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళ్తుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు.కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య విధానాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపు తారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, నాయకులు నందు.బన్నీ, రాము తదితరులు పాల్గొన్నారు.

వార్షిక తనిఖీ నిర్వహించిన ఐజి సత్యనారాయణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జోగులాంబ జోన్-7 డీఐజీ ఆఫీస్ సోమవారం మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలలో కార్యాలయ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, అనుసరించవలసిన విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, జోగులాంబ జోన్‌లో (5 జిల్లాల) పనితీరును విశ్లేషించగా, 2024లో మొత్తం 16,833 కేసులు నమోదు కాగా, వీటిలో 3,784 కేసులు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధికంగా 5896 కేసులు, నాగర్ కర్నూలు జిల్లాలో 3770 కేసులు, వనపర్తిజిల్లాలో 3538 కేసులు, గద్వాల్ జిల్లాలో 2419 కేసులు, నారాయణపేట జిల్లాలో అత్యల్పంగా 2210 కేసులు నమోదయినట్లు తెలిపారు.మర్డర్స్ 84 అటెంప్ట్ మర్డర్స్ 78, తెఫ్ట్స్ (దొంగతనాలు) -1608, ప్రాపర్టీ లాస్ 11,10,83,316/- ,3,42,37,750/- రికవరీ చేశామన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడం చాలా ముఖ్యం అని , రికార్డుల నిర్వహణలో సరైన విధానాలు పాటించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు తమ విధుల పట్ల నిబద్ధత చూపించాలని, రికార్డుల నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని, రికార్డులను డిజిటలైజేషన్ చేసి భద్రంగా వుంచడం అవసరమన్నారు.కార్యక్రమంలో జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | డిసెంబర్ 31. 2024 | www.navatelangana.com

ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



సోమవారం నిర్వహించినటు వంటి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చినటువంటి 15 మంది ఫిర్యాదుదారుల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. సోమవారం నాడు జరిగినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి ఆరు భూ సంబంధిత ఫిర్యాదులు, నాలుగు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు, ఐదు భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీవి ఆచరణలోకి సాధ్యం కానీ ఉచిత హామీలే

నవతెలంగాణ- వనపర్తి రూరల్



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీది ఆచరణలోకి సాధ్యం కానీ ఉచిత హామీలే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆచరణలోకి సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేకపోతున్నారని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఏ ఒక్క పథకం సరిగ్గా అమలు చేయలేదని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి అన్ని చెరువులలోకి నీళ్లు మళ్లించి తద్వారా రైతులకు పండించుకోవడానికి నీళ్లు పుష్కలంగా ఉండేవని తెలిపారు.కానీ నేటి ప్రభుత్వం రైతులు పండించినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తే సకాలంలో సన్నబియ్యం కూడా పంపిణీ చేయడం లేదన్నారు.డిసెంబర్ 9 న సోనియాగాంధీ జన్మదినం నాటికి అన్ని పథకాలను అమలు చేస్తామని చెప్పి ఒకటి కూడా అమలు చేయలేదని ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ- వనపర్తి

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించటంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని, వాటిని ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా ప్రజావాణి ఫిర్యాదులతో పాటు సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన ఫిర్యాదులను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 37 అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

2024లో నేరాలు అదుపులోకి..



నవతెలంగాణ వనపర్తి రూరల్

సోమవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే 2024 సంవత్సరంలో నేరాలు అదుపులో ఉన్నాయని ఆయన అన్నారు పోలీసులు ముందస్తు ప్రణాళికలు సమాచారంతో నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించడం జరిగిందని ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు నేరస్తులను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పట్టుకోవడం జరిగిందని, సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని వారన్నారు ఈ వార్షిక సమావేశంలో వనపర్తి ఏఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి ఉమామహేశ్వర్, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, డిసిఆర్బి ఎస్సై రవి ప్రకాష్ ,పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

రెండు వాహనాలు ఢీ : ఇద్దరికీ గాయాలు.,





నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని మస్తీపురం గ్రామ సమీపంలో రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలు అయినా సంఘటన చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొని కిందపడి గాయపడగా అటుగా వెళుతున్న పాఠశాలలో చూసి 108 వాహనం నందు ఆత్మకూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో నల్లాన్న (68), చంద్ర గడ్ గ్రామం, నాగరాజు, (24) నందిమల్ల గ్రామంగా గుర్తించారు.ఇట్టి సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం జిల్లా వైద్యశాలకు పంపినట్లు వైద్యులు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరుమండలం తిప్పాయిపల్లిగ్రామానికి చెందిన సంధ్యారాముడు ఆకస్మికంగా చనిపోయారు. అంజనేయులు గౌడ్ చనిపోయారు. ఈ విషయాన్ని వనపర్తిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకుపోయారు. వారు స్పందించిఈ విషయాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలియపరుచుగ వారి కుటుంబానికి తక్షణమే మేఘన్న అభయ హస్తం ద్వారా రూ. 5వేల వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఆదేశించారు. ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గౌరెడ్డి, రమా మహేశ్వర్ రెడ్డి కాశన్న బక్కన్న నరసింహారెడ్డి , గాలెన్న ,శ్రీనివాసులు రాముడు, వెంకటేష్ గోపాల్ చిన్న శ్రీనివాసులు, భగవంతు, ఎస్సీ సెల్ నాయకులు కురుమూర్తి ,రాముడు ,విజయ్ , సాయన్న గొల్ల రాముడు, శివ, రాముడు ,శంకర్ చిన్ కర్రెన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

- అంబేద్కర్‌ను అంటే దేశ ప్రజల్ని అవమానించినట్టే
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం డి జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ వనపర్తి

అంబేద్కర్‌ను అవమానించడమంటే దేశ ప్రజల్ని అవమానించడమే, అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే భర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం డి జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 30న అమిత్‌షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చేపట్టామన్నారు.బీజేపీ- ఆర్ఎస్ఎస్ మతోన్మాద వైఖరిని ఖండించాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సాక్షాత్తు రాజ్యసభలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల సీపీఐ(ఎం)జిల్లా కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందన్నారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పడంతో పాటు, తన పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ ,అంబేద్కర్, అంబేద్కర్ అనటం ఫ్యాషన్ అయిపోయిందని, అదేదో 100 సార్లు భగవంతుడి పేరు ఉచ్చరించిన స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది అంటూ అమిత్ షా రాజ్యసభలో చేసిన అనుచిత వ్యాఖ్యలతో వారి మనువాద ధోరణి బట్టబయలైందన్నారు. అంబేద్కర్ పేరు ఉచ్చరించడమే నేరం అన్నట్లుగా అసహనం ప్రదర్శించి బీజేపీ తన వక్రబుద్ధిని ప్రదర్శించుకున్నదన్నారు. ప్రతిపక్షాల అభ్యంతరం దేశవ్యాప్తంగా నిరసనలతో నైనా అమిత్ షా చేసిన తప్పుకు క్షమాపణ చెప్పలేదన్నారు. ఆ పని చేయకుండా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోం మంత్రి ఆయన పరివారం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.మను స్మృతి అత్యంత దుర్మార్గమైనదన్నారు. ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కర్ స్వయంగా దానిని 1927 లోనే దగ్ధం చేశారని తెలిపారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని సనాతన ధర్మమే తమ అభిమతం గా ఊరేగే బిజెపి పరివారం అంబేద్కర్ ఆలోచనలను గౌరవిస్తుందా లోన ఒకటి బోధిస్తూ పైకి రకరకాల రంగులు మార్చే నటన విన్యాసాలు చేయటం అధికార ఆవాసాలకు తగ్గట్టుగా అబద్ధాలకు పాల్పడటం నాటి సావర్కర్ కాలం నుంచి నేటి మోడీ అమిత్ షా వరకు అలవాటేనని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి , ఎం రాజు, జి.ఎస్. గోపి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు ,ఆర్.ఎస్.రమేష్, బి .వెంకటేష్, ఎస్. రాజు, నాయకులు అజయ్, బొబ్బిలి నిక్సన్, నంది మల్ల రాములు, దేవేందర్, సాయి లీల, ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింతలో సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగం పట్ల పార్లమెంట్లో జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ అంబేద్కర్ అంబేద్కర్ అంటూ దేశంలో ఒక ఫ్యాషన్‌గా మారింది అని అంబేద్కరును ఆయన రాజ్యాంగాన్ని అగౌరపరిచే విధంగా వ్యాఖ్యానించడానికి నిరసిస్తూ అమరచింత మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎం,సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్), సీపీఐల ఆధ్వర్యంలో నిరసన చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గోపి,వెంకటేష్ అజయ్. సిపిఐ ఎంఎల్(మాస్ లైన్) జిల్లా నాయకులు.రాజన్న, రాజు సిపిఐ జిల్లా నాయకులు శ్యాంసుందర్ లు మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి మనుస్మృతి అమలు చేయాలని ఉద్దేశంతో దేశంలో బిజెపి.రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అంబేద్కర్ ఆయన రాసిన రాజ్యాంగం పట్ల విషకక్కుతూనే ఉందన్నారు. కేంద్ర హోం మంత్రిని వెంటనేభర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు అమీత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు.టి. రాఘవేంద్ర, సామేలు, మస్లామను, చంటి..ఎర్రన్న. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దళిత హెడ్మాస్టర్ పై మతోన్మాద మూకల దాడులను ఖండించండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవ తెలంగాణ- వనపర్తి

దళిత హెడ్మాస్టర్ పై మతోన్మాదముకల దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందేనని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ లో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు పై జరిగిన మత ఉన్మాద దాడులను ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు .ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దళిత ప్రధానోపాధ్యాయుడు రాములు పై మతోన్మాద మూకలు భక్తి ముసుగులో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అమానుష చర్యను ప్రజలు ప్రజాతంత్ర వాదులు, ఆధ్యాత్మికవాదులు, పార్టీలు, ప్రజా సంఘాలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, కార్మికులు లౌకిక శక్తులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. దోషులను కఠినంగా శిక్షించాలని విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. అయ్యప్ప మాలలో ఉన్న విద్యార్థి ని లెక్కల గురించి అడిగి అతను చెప్పకపోవడంతో మిగతా విద్యార్థులతోపాటు అతనిని మందలించడంతో ఆ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో కొందరు విస్తృత ప్రచారం చేశారన్నారు. దీంతో ఆర్ఎస్ఎస్, విహెచ్ పి ,బిజెపి పరివార్ సంస్థలు పెద్ద ఎత్తున పాఠశాలపై దాడి చేసి ప్రధానోపాధ్యాయుడిని కొట్టి కాళ్ళు మొక్కించి అవమానపరిచారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాదులకు ఊతము ఇచ్చే విధంగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి అమిత్ షా లాంటి వారు అంబేద్కర్ ను రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం లాంటి చర్యలు మతోన్మాద దుష్ట చర్యలకు మరింత బలాన్ని ఇస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సిఐటియు నాయకులు చంద్రయ్య ,సూరి, శివ ,గోవిందు, వీరన్న, నాగన్న, ఆంజనేయులు, లక్ష్మయ్యకు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా నాయకులు వినయ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క అని అన్నారు. స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ రాజీ లేని పోరాటం చేస్తుందని అన్నారు 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యా రంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు.దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగు చేయలన్నారు. లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, శివ భాను ప్రణయ్, వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల మానవతా అదృక్పథం గొప్పది

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందన



నవతెలంగాణ - వనపర్తి

విద్యార్థులు మానవతా దృక్పథంతో వరద బాధితులకు విరాళాలు సేకరించి ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసించారు. వరద బాధితుల సహాయార్థం వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సామాజిక బాధ్యతగా , స్వచ్ఛందంగా సేకరించిన విరాళాలు రూ. 6,21,100/- (ఆరు లక్షల ఇరువై ఒక్క వేల ఒక వంద) , ఈ మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి పంపిం చామని కలెక్టర్ తెలిపారు. ఈ విరాళాల వివరాలను వెల్లడించేందుకు సంతో షంగా ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. విరాళాలు సేకరించిన విద్యార్థులను, సహకరించిన ప్రిన్సిపాల్స్ ను, ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ను జిల్లా కలెక్టర్ అభినందించారు.

బ్యాంకు దోపిడీకి ప్రయత్నం: విఫలం

-ప్రయత్నం చేస్తున్న పోలీసులు



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు లో గుర్తు తెలియని వ్యక్తులు దోపిడీకి ప్రయత్నం చేసిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం శని, ఆదివారాలు రెండు రోజులు బ్యాంకు సెలవు ఉండటంతో బ్యాంకు వెనుక భాగంలో కిటికీ గల స్క్రూలను తొలగించి లోపలికి ప్రవేశించి, దోపిడీ కి ప్రయత్నించారు. లాకర్ రూమ్ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేసిన విఫలం అవడంతో తిరిగి వెనకకు వచ్చారు, బ్యాంకులో సీసీ పూటీజి డి.వై.ఆర్ ఎత్తుకెళ్లినట్లు సిబ్బంది గుర్తించారు.సోమవారం ఉదయం బ్యాంకుకు సిబ్బంది వచ్చి అనుమానంతో పరిశీలించారు. దొంగతనానికి ప్రయత్నించినట్లు గుర్తించారు, బ్యాంక్ సిబ్బందికి తెలియజేశారు. స్థానిక ఎస్సై సురేష్ కు బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు చేశారు. మీరు చూస్తానికి ఎస్ఐ సురేష్, జిల్లా డిఎస్పి వెంకటేశ్వరరావు,ఆత్మకూరు సిఐ శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాగిలాలతో పరిశీలన చేశారు. బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అమరచింత ఎస్సై సురేష్ పేర్కొన్నారు.

కర్నే తండాలిఫ్ట్ ఇరిగేషన్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1కోటి 63 లక్షల మంజూరు.

-జీ ఓ ఆర్ టీ నెంబర్ 345 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నవ తెలంగాణ - వనపర్తి



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమర్పించిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు స్పందించి ఉపకేంద్ర నిర్మాణానికి సంబంధించి రూ 1 కోటి 63 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ప్రభుత్వం **జీ ఓ ఆర్ టీ నెంబర్ 345** ప్రకారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వనపర్తి శాసనసభ్యులు గౌరవ తూడి మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, విద్యుత్ శాఖ మాత్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణం తో కర్నే తాండ లిఫ్ట్ ప్రారంభమవుతుందని దాంతో ఖిల్లా ఘనపూర్ లోని జంగమ్మయాపల్లి, దొంతికుంటా తండా కర్నెతండా షాపుర్, మామిడా మాడా, లట్టుపల్లి లోని 6 తాండలకి 4400 ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు అందజేయవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఉపకేంద్ర నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయడానికి కృషిచేసిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామో దర్ రాజనర్సింహకి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి, పార్ల మెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి గారికి, ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

31న మహబూబ్‌నగర్‌కు హైకోర్టు న్యాయమూర్తి రాక

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ పై అధ్య యనం కోసం విచారణ కమిషన్ తరపున తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఈనెల 31న మహ బూబ్‌నగర్ కు రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి కులాల ఉప వర్గీకరణపై అధ్యయనం చేయడానికి విచారణ కమిషన్ తరపున తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయ మూర్తి ఇతర సభ్యులు చర్చిస్తారని తెలిపారు. ఈ అంశంపై వనపర్తి జిల్లా నుండి సంబంధిత షెడ్యూల్ కులాల, వర్గాల వారు, పరిచయస్తులు హాజరై మీ యొక్క అభిప్రాయాలను నివేదికను విచారణ కమిషన్కు అందజేయాలన్నారు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

పోలీసుల సూచనల ప్రకారం 31 జరుపుకోవాలి : ఎస్పీ

నవతెలంగాణ వనపర్తి రూరల్



జిల్లా ప్రజలు ఈ 31ను సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంవత్సరం చివరిదినాన్ని, నూతన సంవత్సరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా పోలీసుల సూచనల ప్రకారం చేసుకోవాలని ఆయన అన్నారు. డిసెంబర్ 31న డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని దీనికిగాను పోలీస్ శాఖ తరపున భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకల కు సంబంధించిన ఎటువంటి కార్యక్రమాలు అయినా ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతులు తీసుకోవాలని ప్రజలకు ఇబ్బందులు గురి చేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీ జే లు, పెట్టకూడదని ఆయన అన్నారు అదే విధంగా టపాసులు కూడా కాల్చరాదని ఆయన తెలిపారు. ప్రజలందరూ సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎవరు కూడా మద్యం మత్తులో వాహనాలను నడప రాదని, ప్రవేట్ ,ప్రభుత్వ ఆస్తులపై, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా సైలెన్సర్లను తీసివేసి వాహనాలను నడపరాదని మైనర్లు డ్రైవింగ్ చేయరాదని అధిక స్పీడ్ తో వాహనాలను నడప రాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించిన వినియోగించిన, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నూతన సంవత్సర వేడుకలను అందరు తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎవరైనా పోలీసులు నిబంధనలను అతిక్రమించినట్లయితే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

జిల్లా ప్రజలు ఉచిత న్యాయ సేవలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్



జిల్లా ప్రజలు న్యాయస్థానాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో ఇస్తున్నటువంటి ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజిని అన్నారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగినటువంటి న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టం దృష్టిలో ప్రజలు అందరూ సమానులేనని అందరికీ న్యాయ సేవలు అందాలనే లక్ష్యంతో న్యాయస్థానాలలో సంస్థలు రూపుదిద్దు కున్నాయని, లోక్ ఆదాలత్ సంస్థ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ,మహిళలు , మైనర్లు 30 వేల లోపు ఆదాయం ఉన్నవారికి, వృద్ధులకు, మరియు ప్రకృతి వైపరీత్యాల బాధితులకు, లోక్ అదాలత్ ద్వారా న్యాయస్థానాలలో ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నారని ఆమె తెలిపారు మైనర్లకు వివాహం జరిపిస్తే నేరమని, దీనిద్వారా కఠిన శిక్ష కు గురవుతారని ఆమె తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కు 15100 టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా మీయొక్క కంప్లైంట్ ను తెలపవచ్చునని ఆమె తెలిపారు. సఖి కేంద్రం ద్వారా అమలు అవుతున్న మహిళ సేవలను వినియోగించుకోవాలని కేంద్ర కార్య నిర్వాకరాలు కవిత అన్నారు. ఈ సమావేశం లో లోక్ అదాలత్ డిఫరెన్స్ అసిస్టెంట్ కౌన్సిల్ ఎం శ్రీదేవి, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు డి కృష్ణయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, సఖి కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

ఎస్ఎస్ఏ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఎస్ఎస్ఏ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూని యన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పాత కలెక్టరేట్ దగ్గర ఎస్ఎస్ఏ ఉద్యోగస్తులు గత 21 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు మద్దతుగా సోమవారం మున్సిపల్ కార్మికులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలను ఇంజనీ ర్లుగా, డాక్టర్లుగా, మేధావులుగా అత్యున్నతమైన స్థాయిలో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న వీరికి రెగ్యులరైజేషన్ లేకపోవడం అనేటువంటిది సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పని భారంతో ఎట్టిచాకిరి చేస్తున్న వీరికి రెగ్యులరైజ్ చేసి పే స్కేల్ అమలు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వీరిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా ఏకశిలా పార్కులో ఎస్ఎస్పిఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన హామీకి అనుగుణంగా వెంటనే వీరిని రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్లు మహమూద్, పరుశరాములు, రామస్వామి, ఎల్లమ్మ, లక్ష్మి, అలివేల తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో ఎడ్యుకేషనల్ ఇనిషియేటి వ్స్ వారు ఐసీటీలకు కల్వకుర్తిలో కంప్యూటర్ ట్రైనింగ్ వర్క్ షాప్‌ను ఎంతో వివ రణాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫిరంగి డీటీడీఓ నాగర్క ర్నూల్, మేనేజర్ వికాస్ ఒమర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదే విధంగా యాదమ్ శ్రీనివాసులు నల్లగొండ ఏటీడీఓ, వెంకటయ్య రంగారెడ్డి ఏటీడీఓ, డిప్యూటి ఈఓపీ శంకర్ నాయక్ నల్లగొండ, ఎస్‌సీఎంఓ డీ.తిరుపతయ్య నాగర్‌కర్నూల్ హాజరయ్యారు. ఐటీడీఏ ప్లెయిన్ ఏరియాస్‌లో ఉన్న 48 పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులు, కంప్యూటర్ ల్యాబ్ ఇన్‌స్ట్రక్టర్‌లతో సహా మొత్తం 70మంది హాజరై వర్క్‌షాప్‌లో చురుకుగా పాల్గొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరినీ ఉద్దేశించి చందన సర్పే గిరిగిన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసంగించిన సమయంలో, ప్రతీ ఆశ్రమ పాఠశాలలో ఐసీటీలను తీసుకోవడం వెనుక ఉన్న ఉద్దేశం,వారి సహకారంతో విద్యార్థులకు సాంకేతిక విద్యను అందజేయడంలో ఇది ఒక అద్భుత అవకాశమని ప్రశంసించారు.అలాగే ప్రోగ్రాం యొక్క ప్రాముఖ్యతను, నేటితరం పిల్లలకు దాని ఆవశ్యకతను వివరించారు. ఐటీడీఏ ప్లేన్ ఏరియాలోని ఇతర పాఠశాలలకు మైండ్‌స్పార్క్‌ను విస్తరించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని విస్తృతం చేయడానికి తన తిరుగులేని మద్దతును అందించారు. మార్కెట్‌లోని ఇతర ఖరీదైన ఎడ్‌టెక్ సాధనాలతో పోలిస్తే మైండ్‌స్పార్క్ యొక్క ప్రభావాన్ని హైలైట్ చేస్తూ, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, దాని సామర్థ్యాన్ని పెంచుకోవాలని ఆమె పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రధానోపాధ్యాయులు అందరూ ఇది తమకు ఎంతగానో ఉపయోగపడే కార్యక్రమమని ఇలాంటివి మరిన్ని జరగాలని కోరుకుంటూ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూలు జిల్లాలోని ప్రధానోపా ధ్యాయులు లింగస్వామి, చంద్రశేఖర్, ముత్యాలు, లింగయ్య, తిరుపతయ్య, ఆంజనేయులు, లక్ష్మణ్, శీనయ్య, రాజేశ్వరి, లక్ష్మణ్ తదితరులున్నారు.

పాముకాటుకు యువ రైతు మృతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కారుపాముల గ్రామానికి చెందిన నాగపూరి శివ అనే యువరైతు వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురై చికిత్స పొందు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దవకార పాముల గ్రామానికి చెందిన నాగపూరి శివ సోమవారం కూలికి వెళ్లి వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా పాము కాటుకు గురయ్యాడని విషయం తెలిసిన కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని వారు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. వీరిది చాలా బీద కుటుంబమని ప్రభుత్వం కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగపురి నాగబాబు, సింగల్ విండో ఉపాధ్యక్షుడు మెరుగు రాజు ప్రభుత్వాన్ని కోరారు.

సాంఘిక శాస్త్రం పోటీల్లో.. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు



నవతెలంగాణ-తిమ్మాజిపేట

ఉపాధ్యాయ వేదిక హైదరాబాదు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మండలానికి చెందిన విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలను మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలో తిమ్మాజిపేటతో పాటు గోరిట ఆవంచ పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మండలస్థాయి సాంఘిక శాస్త్రం ప్రతిభ పాటవ పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు డి.శివకుమార్ మండల ప్రథమ స్థానంలో గెలుపొందగా కే.భాను, మండల తృతీయ ఆంగ్ల మధ్యమ నుంచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమాపతి రెడ్డి, ఉపాధ్యాయులు కురుమయ్య, మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, విద్యార్థులను అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత..



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాయితి ప్రభాకర్ రెడ్డి పేరిట మంజూరైన రూ.48 వేల చెక్కు, నీల లింగయ్య పేరిట మంజూరైన రూ.60 వేల చెక్కు, కనుక ఈమ బిందు సాగరిక పేరిట మంజూరైన రూ.19 వేల సీఎం సహాయనిధి చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లబ్ధిదారులకు సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, వరికుప్పల ఆంజినేయులు, అనిల్ కుమార్, మల్లేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ భర్తకు మంత్రి పరామర్శ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల మాజీ జెడ్పీటీసీ మేకల గౌరమ్మ భర్త, చంద్రయ్య యాదవ్ గత కొంత కాలంగా గొంతు సంబంధిత సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కామినేని ఆస్పత్రికు వెళ్లి మేకల చంద్రయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి చేసుకున్నారు. మేకల చంద్రయ్యకు మెరుగైన చికిత్స అందించాలని మంత్రి జూపల్లి డాక్టర్లకు సూచించారు. కుటుంబీకులకు ఆ ధైర్య పడవద్దని డాక్టర్లు మెరుగైన వైద్యం అందిస్తారని ధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట చంద్రబండ తాండ గ్రామ మాజీ సర్పంచ్ రామ్‌లాల్ నాయక్, మల్లేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

దశ దినకర్మలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-తిమ్మాజిపేట

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి జంగిరెడ్డి 11రోజుల క్రితం మరణించారు. సోమవారం మండలంలోని నేరాల పల్లి గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నేరళ్లపల్లి గ్రామానికి చేరుకొని మర్రి జంగి రెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, ఎర్రవల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, నాగం జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీ రాములు, మాజీ స్పీకర్ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, గువ్వల బాలరాజ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, అంజయ్య యాదవ్, రసమయి బాలకిషన్, మండల నాయకులు జోగు ప్రదీప్, రవీందర్ రెడ్డి, రాందేవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ బాదావత్ సంతోష్

- ప్రజావాణికి 26 ఫిర్యాదులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 26 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ కే.సీతారామారావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా మంత్రి పదవికి..

రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా ముందు సోమవారం నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ భారత పార్లమెంట్‌లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ని హోం మంత్రి అమిత్ షా అవమానించడం అంటే మొత్తం దేశ ప్రజల్ని అవమానించడమేనని, దీని ద్వారా బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద వైఖరి తెలుస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్, తారాసింగ్ జిల్లా నాయకులు మధు, యాదయ్య, సత్యనారాయణ, సురేష్, శివరాం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు అజ్జపాగ సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం నాగర్‌కర్నూలు మండల పరిధిలోని బొందలిపల్లి గ్రామంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సుభాష్, కురుమయ్య,శివ, వినోద్, కుమార్, నాగరాజు, కష్టయ్య, స్వామి, అంజి ఉన్నారు

కొల్లాపూర్ : అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కొల్లాపూర్ ఎన్టీఆర్ చౌరస్తాలో సోమవారం అమీషా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ, నాయకులు బత్తిని రాజు, వెంకటస్వామి, సత్యం, సంజీవ్, సాయి, రామస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : అంబేద్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బ్యాంక్ చౌరస్తాలో నిరసన చేశారు. కార్యక్రమంలో వంగూరు ఏరియా కమిటీ కార్యదర్శి బి.బాలస్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల నాయకులు మీసాల వెంకటయ్య, చింత సత్యనారాయణ, గౌరయ్య, రైతులు యాదయ్య, కే.వెంకటయ్య యాదగిరిరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, మండల కమిటీ సభ్యుడు పి.రవి, మండల కమిటీ సభ్యుడు కాకం వెంకటయ్య, మండల నాయకులు ఎండి.మాలిక్, రాజాపురం కావలి చెన్నయ్య, ముత్తిరెడ్డిపల్లి నాగన్న గౌడ్, బండారు శివశంకర్, కాకమ్ శివ శంకర్, దుసనమోని నరసింహ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం దగ్గర సీపీఐ(ఎం) నాయకులు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.హనుమంతు, గోపాల్, తిమ్మస్వామి, గోవిందమ్మ, సురేష్, మహబూబ్, రాజు, కురుమయ్య, ఖాదర్, బి.గోవిందు, లక్ష్మణ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా వెనక్కి తీసుకోని మంత్రి పదవికి రాజీనామా చేయాలని మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఎం.దశరథం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, ఇంద్రకంటి బాలస్వామి, షమీనా బేగం, మల్లయ్య, వెంకటయ్య, రాముడు, బాలేశ్వరమ్మ బాలమ్మ, మైసమ్మ, లక్ష్మీ, చంద్రకళ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



బొందలిపల్లిలో..



కొల్లాపూర్‌లో..



పెద్దకొత్తపల్లిలో..



వంగూరులో..



కోడేరులో..



పెంట్లవెల్లిలో..

దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన..

దుండగులను కఠినంగా శిక్షించాలి

- ప్రజా సంఘాల డిమాండ్
- హెచ్ఎంపై మూకదాడి మతోన్మాదుల ఆటవిక చర్య



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే.రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థినికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడుపై 50 మంది మతోన్మాద దుండగులు మూకదాడి చేసి కులం పేరుతో దూషించడాన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని, తక్షణమే పాఠశాలపై ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ సెంటర్లో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో అక్కడికి ఇక్కడికి తిరగటం వల్ల 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు. అతనికి చూడక కాలు తాకడంతో కుటుంబ సభ్యులు, మిగతా అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాలపైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకుని మరి కొంత మంది సివిల్ డ్రెస్‌లో ఉన్నటువంటి మొత్తం 50మంది జై శ్రీరామ్.. జై అయ్యప్ప అనుకుంటూ ప్రధానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎంత నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఇది మతోన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్య అన్నారు. ఆచార్యదేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు. తండ్రి కొడుకు కాళ్లు మొక్కడం ఎక్కడైనా చూసామా అనివారు ప్రశ్నించారు. కాళ్లు మొక్కించే ట్రైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ఎంను మానసిక ఒత్తిడి చేసి భయ భ్రాంతులకు గురి చేశారన్నారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శీను, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు, శివరాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, అధ్యక్షులు సయ్యద్, భాను, చందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్
- మా దేహం ముక్కలైన.. ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం
- ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నాగర్‌కర్నూల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్, కళాశాల నందు స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం గల జెండాను పట్టణ అధ్యక్షుడు చందు ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అన్నారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను 1970 డిసెంబర్ 30న కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం-పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుంచి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి, మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యా రంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో, ముందుకు పోతుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటి నుంచి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని, విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు. ఈ కార్యక్రమంలో భాను చందర్, అభిరామ్, గణేష్, భాను, తులసి, భరత్, రవి, సిద్దు, అంజి పాల్గొన్నారు.



పోతేపల్లిలో మేకల చోరీ..

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఉడుత లాలయ్యకు చెందిన 7 మేకలు ఆదివారం రాత్రి చోరీకి గురయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. లాలయ్య తనకున్న 11 మేకలను గ్రామంలోని తన ఇంటి వద్ద దొడ్డి ఏర్పాటు చేసి దొడ్డిలో ఉంచి ఇంట్లో నిద్రపోయాడు. రాత్రి 11.30గంటల సమయంలో బయటికెళ్లి దొడ్డి వైపు చూడగా దొడ్డిలో మేకలు లేకపోవడంతో 100 సహాయంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి వెల్దండ పోలీసులు చేరుకొని లాలయ్య కొడుకు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు పోలీసులు తెలిపారు. రూ.1 లక్ష వరకు ఉంటుందని లాలయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు లాలయ్య కోరారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అప్పగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద బాధితుల ఆందోళన

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద సోమవారం బాధితులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో దాదాపు 250 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు లక్కీడిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ ఇప్పటివరకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అప్పగించలేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. దాదాపు 18 నెలలుగా అద్దె ఇళ్లలో ఉండి బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ స్పష్టం చేశారు. కొంతమంది మధ్య దళారీల మాటలు నమ్మి ప్రజాప్రతినిధులు ఇండ్ల పంపిణీ ఆలస్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఇండ్లు పంపిణీ చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల బాధితుల సంఘం నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

- **ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమించిన లబ్ధిదారులు..**

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీతో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులు సాయంత్రం 7గంటలకు ఆందోళన విరమించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఆందోళన సాయంత్రం 7గంటల వరకు కొనసాగింది. తహసిల్దార్ ఇబ్రహీం, స్థానిక ఎస్సై మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ తదితరులు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినలేదు. దీంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులుకు ఫోన్ చేసి ఫిబ్రవరి 1వ తేదీ లోపు లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అప్పగిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

ఇళ్ల స్థలం ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - బల్మూరు

మండల కేంద్రంలోని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 26లో 5 ఎకరాల భూమి ఉన్నదని, గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తీసుకొచ్చామని వినతిపత్రంలో గుర్తు చేశారు. ఉద్యమాలు పోరాటాల ఫలితంగానే గత పాలకులు దిగివచ్చి ఇళ్ల స్థలాల పంపిణీ చేశారని, ఇచ్చిన స్థలంలో ఆర్థిక పరిస్థితుల కారణంగా లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోలేకపోయారని, ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఇల్లు నిర్మాణం చేసుకోలేదనే సాకుతో ఇచ్చిన ప్లాట్లను రద్దు చేశామని చెప్పడం దుర్మార్గమన్నారు. గత పాలకులు డబల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి 10ఏళ్ల కాలం గడిపి తిరిగి ఇంటికి వెళ్ళిపోయారని..ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా నిజమైన అర్హతలు కలిగిన నిరుపేదలకు బల్మూరు గ్రామంలో గోదల్ రోడ్డులో ఉన్న ఐదు ఎకరాల భూమిలో వంద గజాల చొప్పున అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్‌ను కోరారు. ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే త్వరలోనే కార్యాచరణ రూపొందించి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండీ.లాల్ మొహమ్మద్ ఆంజనేయులు, వెంకటయ్య, రాజు, సీనియర్ నాయకులు బాలేశ్వరయ్య తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - తెలకపల్లి

రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బండపల్లి గ్రామానికి చెందిన గన్నోజు శివకుమార్(27) ఆదివారం రాత్రి బండపల్లి గ్రామం నుంచి (టీఎస్ 07 హెచ్‌జీ 4580) గల ద్విచక్ర వాహనంపై తెలకపల్లి మండల కేంద్రానికి వచ్చి మరల బండపల్లికి తిరుగు ప్రయాణంలో మండల పరిధిలోని దాసుపల్లి గ్రామ శివారులో గల డంపింగ్ యార్డ్ వద్ద ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి తలకు, ఎడమ భుజానికి తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూలు జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని అన్న గన్నోజు నరేష్ సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి


- శోకసంద్రంలో కుటుంబీకులు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై, సీఐ



నవతెలంగాణ - ఊరుకొండ

రోడ్డు ప్రమాదంలో ఓ డిగ్రీ విద్యార్థి.. మరో యువకుడు దుర్మరణం పొందిన సంఘటన ఆదివారం రాత్రి ఊరుకొండ మండల కేంద్రానికి దగ్గరలో గల కొత్త కాటన్ మిల్ సమీపంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు.. వాహన చోదకులు.. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి పట్టణంలోని బలరాం నగర్ కాలనీకి చెందిన భాను(20), కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన డిగ్రీ విద్యార్థి తోతని శ్రీనాథ్(18) (టీఎస్ 31 3292) నంబర్ గల పల్సర్ బైక్ పై జడ్చర్ల వైపు నుండి కల్వకుర్తి వైపు వెళుతుండగా ఊరుకొండ మండల కేంద్రానికి సమీపంలో గల కొత్త కాటన్ మిల్ దగ్గరలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరి యువకులు దుర్మరణం పాలయ్యారు. సంఘటన స్థలాన్ని ఉరుకొండ ఎస్సై వీరబాబు, కల్వకుర్తి సీఐ, పోలీస్ సిబ్బంది పరిశీలించారు. చేతికొచ్చిన ఇద్దరి యువకులు అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో దుర్మామరణం చెందడంతో ఆ కుటుంబీకులు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లను నమ్మి మోసపోవద్దు



బిజినేపల్లి : వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లను నమ్మి మోసపోవద్దని నాగర్‌కర్నూల్ జిల్లా షీ టీం ఇన్‌చార్జ్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం మండలంలో నంది వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులు మొబైల్ ఫోన్‌లో వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా చాటింగ్ చేసి మోసపోతున్నారు. ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే షీ టీంను సంప్రదించాలన్నారు. చదువుకునే వయసులో విద్యార్థులు సబ్జెక్టులనే స్నేహితులుగా భావించాలని వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ స్నేహాలను నమ్మి అనవసర సమస్యలు కొని తెచ్చుకోవద్దని ఫోక్సో చట్టం గురించి అవగాహన చేసుకోవాలని, ఏదైనా సమస్య వస్తే పోలీసులను సంప్రదించాలని భరోసా ఇన్‌ఛార్జ్ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, జయలక్ష్మి, వెంకటస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల..

పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి కలెక్టర్ సిక్తా పట్నాయక్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయాశాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 39 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికా రులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో - ఇంటింటా సౌభాగ్యం

- కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బుడబోయిబాలు



నవతెలంగాణ - మక్తల్

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యాలు కలుగుతాయని కాంగ్రెస్ పార్టీ మాద్వార్ గ్రామ అధ్యక్షులు బుడబోయి బాలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండల్ మాద్వార్ గ్రామంలో 8వ వార్డులోని కొనసాగుతున సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న మద్వార్ సర్వే అధికారులతో బుడబోయిబాలు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేదలు ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేష్ ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంట్ బిల్లు, ఇంటి స్థలం పేపర్లు తగిన వివరాలు పంచాయతీ కార్యదర్శి కి అందజేయాలని కోరారు. ప్రజలు అధికారులకు సహకరించి సర్వేని విజయవంతంగా చేయాలని కోరారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని అన్నారు.

చిన్నపొర్లలో గ్రామసభ



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామ అభివృద్ధిపై సోమవారం గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగిందని స్థానిక పంచాయతీ కార్యదర్శి జగదీష్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో అవగాహన గ్రామసభ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 - 2026 సంవత్సరం గాను గ్రామ అభివృద్ధి పనులపై అవగాహన కోసం చర్చించడం జరిగిందన్నారు. మళ్లీ గ్రామసభ ఏర్పాటు చేసినప్పుడు గ్రామంలో కావలసిన అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి గణేష్ రెడ్డి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని శ్రీ సాయిస్కూల్‌లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా శ్రీ మేధ రెడ్డి, డీఈవోగా మల్లు అర్జున్, ఎంఈఓ గా తరుణ్ నామాజీ, కరస్పాండెంట్ గా లావణ్య రెడ్డి, ప్రిన్సిపల్ గా విష్ణు సాయి, వైస్ ప్రిన్సిపాల్‌గా రామేశ్వరి, ఐఐటీ కో ఆర్డినేటర్‌గా సాయికుమార్, ఏవో గా ఈశ్వర్, పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శేషమ్మ కరస్పాండెంట్ సాయి లీల, ప్రిన్సిపాల్ బాలప్ప, వైస్ ప్రిన్సిపాల్ అమీనా, ఏవో హెచ్. నర్సింహా, ఉపాధ్యాయులు భగవంతు రెడ్డి, సురేందర్ గౌడ్, రాధా కిషన్, సునీల్ కుమార్ రెడ్డి, మనీలా, వనిత, ఉమా, లక్ష్మీ ప్రియ,హరీష్, శివ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మాదకద్రవ్యాల, మద్యపానం దుర్వినియోగం, నివారణ అనే అంశాలపై ఎస్ ఎల్ సీ ఏ కో ఆర్డినేటర్ శ్రీపాద సుధాకర్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారి డి.సునంద తెలిపారు. సోమవారం ఐడీఓసీలోని జిల్లా కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర స్థాయి కో ఆర్డినేటింగ్ ఏజెన్సీ న్యూ హెూప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. యువతలో మత్తుపదార్థాల వాడకం ఎక్కువైందని, దీన్ని తగ్గించడానికి మాస్టర్ వాలంటీర్లు(నషాముక్త భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా) స్వచ్ఛందంగా పనిచేయాలని అన్నారు. మత్తుకు బానిసలు అయిన వారిని డి అడిక్షన్ కేంద్రాల్లో చేర్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు వెంకటేశ్వరి,సుజాత కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలల్లో ఐజీ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - అల్లంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను సోమవారం ఐజి సత్యనారాయణ, డీఐజీ చౌహన్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రీవెన్స్ డేకు నాలుగు ఫిర్యాదులు

- డీఎస్పీ ఎన్.లింగయ్య



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా పేట సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 4 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని డీఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్సై లకు సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందేవిధంగా చూడడం జరుగుతోందని డీఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్‌కి, పై ఆఫీసులకు వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకు రావద్దని, బాధితులు మాత్రమే నేరుగా వచ్చి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని డీఎస్పీ సూచించారు.

బస్సుజాత ముగింపు సభను..

జయప్రదం చేయండి : సీఐటీయూ

తెలంగాణ - నారాయణపేట

డిసెంబర్ 31న మంగళవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర జరుగు ఆశాల రాష్ట్ర బస్సుజాత ముగింపు సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామరెడ్డి, బాల్ రామ్ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో డీఎం హెచ్ఓ కార్యాలయంలో ప్రోగ్రామ్ అఫీసర్ డాక్టర్ రాఘవేందర్ రెడ్డికి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశలకు కనీస వేతనం రు. 18 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యం కల్పించాలని కోరుతూ డిసెంబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత డిసెంబర్ 31 వరకు కొనసాగిందని అన్నారు. ఈ బస్సుజాతలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పీ.జయలక్ష్మి కార్యదర్శి నీలా దేవి,గంగ మణి, బాల మణి, సాధన, సునీత, పద్మ ఎడుగురి బృందంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాత నిర్వహించి ఆశాలను చైతన్య పరుస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం రు.18 వెంటనే అమలు చేయాలని కోరారు. ముగింపు సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు హైదరాబాదులో జరిగే ఇంద్ర పార్క్ ధర్నాకు తరలి రావాలని ఆయా పీహెచ్ సీ వైద్యాధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు.

నవతెలంగాణ - మక్తల్

ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో అహర్నిశలు పనిచేస్తున్న ఆశాకార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి, రెండు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో బిల్లులు వెంటనే ఇవ్వాలని, ఆశా వర్కర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.50 లక్షలు కల్పించాలని, అర్హులైన ఆశా వర్కర్లను ఏఎన్ఎం గా ప్రమోషన్లు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు కల్పించాలి, ఆశా వర్కర్ మరణిస్తే మట్టి ఖర్చులకోసం తక్షణమే 50వేల రూపాయలు అందివ్వాలని డిమాండ్ చేశారు. టార్గెట్ పెట్టి పని చేయించడం, పనికి తగ్గ పారితోషికమంటూ ఆశాకార్యకర్తలను వేధించడం, శ్రమ దోపిడీకి గురిచేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక ఇది సాగాధని దీన్ని ఎదుర్కొంటామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై పెట్టే బడ్జెట్ను తగ్గిస్తూ పోతున్నదని విమర్శించారు . వైద్యాన్ని కార్పొరేట్ మాయం చేస్తూ బడ పారిశ్రామిక వేతల సేవలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మునిగి తేలా డుతున్నారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నవిధంగా ఆశలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలుఅమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రజల ఆరోగ్యాలనుకాపాడుటలో ఆశావర్కర్లకు తాను ఆరోగ్యాలను పణంగా పనిచేస్తున్న ఆశలపట్ల ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రేపు జరగ బోయే ఇందిరా పార్కు ఆశల బహిరంగ సభకు నారా యణ పేట జిల్లా ఆశావర్కర్లు అధికసంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ కర్ని పీ హెచ్ సీ అధ్యక్షురాలు. యశోద ప్రధాన కార్యదర్శి, అమీనా బేగం కర్ని పీహెచ్సీ కోశాధికారి, ఇందిరమ్మ ఉపాధ్యక్షురాలు, స్వప్న (అనిత) ఉపాధ్యక్షురాలు, సావిత్రమ్మ, సుజాత, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ డెస్క్ :

డిసెంబర్ 31న మంగళవారం రోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర జరుగు ఆశాల రాష్ట్ర బస్సు జాత ముగింపు సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు పిలుపు నిచ్చారు . మాగనూరు మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్‌సీ డాక్టర్ అఫ్రూస్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యం కల్పించాలని కోరుతూ డిసెంబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత డిసెంబర్ 31 వరకు కొనసాగిందని తెలిపారు. ఈ బస్సు జాతలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి కార్యదర్శి నీలాదేవి,గంగామణి, బాలమణి, సాధన,సునీత ,పద్మ ఎడు గురి బృందంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాత నిర్వహించి ఆశాలను చైతన్య పరుస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం రూ. 18000 వెంటనే అమలు చేయాలని కోరారు. ముగింపు సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు హైదరాబాదులో జరిగే ఇంద్ర పార్క్ వద్ద ధర్నాకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సరితా, హారిక పాల్గొన్నారు.





స్వాతంత్య్రం కోసం పోరాడిన వారిని గుర్తించుకోవాలి

- ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ అజీజ్



నవ తెలంగాణ - ఊట్కూర్

స్వాతంత్రం కోసం పోరాడిన వారిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఎంపీ జే రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ అజీజ్ అన్నారు ఆదివారం రాత్రి మండల కేంద్రమైన ఊట్కూర్‌లో టిప్పు వై స్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో టిప్పు సుల్తాన్ జీవిత చరిత్రపై ఎస్ ఎ రైటింగ్ గత నెల క్రితం నిర్వహించారు. గెలుపొందిన వారికి ఫస్ట్ ప్రైస్ రూ .15000 వేలు , రెండవ బహుమతి రూ. 10000.వేలు , మూడవ బహుమతి రూ.4000 వేలు అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నగదుతో పాటు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్య్రం కోసం బ్రిటిష్ వారితో టిప్పు సుల్తాన్ పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్య్రం కోసం అనేక పోరాటాలు టిప్పు సుల్తాన్ చేశారన్నారు. ఇతరులతో పాటు ఖాన్ అశ్వ హు ల్లా ఖాన్. మౌలానా అబుల్ కలాం ఆజాద్ .ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ .హజ్రత్ మొహాని తదితర ముస్లింలు పోరాటాలు చేశారన్నారు .వారి జీవిత చరిత్రలను రాబోయే తరం గుర్తుంచుకోవడానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు పోరాడి అమరులయ్యారన్నారు. అనంతరం ఎంపీజే జిల్లా అధ్యక్షులు ఖాజీమ్ హుస్సేన్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ దేశం కోసం చేసిన త్యాగాలను వివరించారు. టిప్పు సుల్తాన్ మహనీయుడని కొనియాడారు . ఈ కార్యక్రమంలో టిప్పు వైస్ ఆర్గనైజింగ్ అధ్యక్షులు ముజ్జ మిల్ , ఉపాధ్యక్షులు హసీమతుల్లా సైపుల్ల , స్థానిక మాజీ ఉపసర్పంచ్ హిబాద్ తు ల్ రహిమాన్, గ్రామ పెద్దలు మొహమ్మద్ పాషా , మక్బూల్, మునీర్ పటేల్, ఖజీ కాలిక్ , మునీర్ గద్వాల్, మన్సూర్ అలీ , మాజీ వార్డ్ మెంబర్ సమీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో ఇంగ్లీష్ నెట్ వేడుకలు



నవ తెలంగాణ - అలంపూర్

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో సోమవారం ఇంగ్లీష్ నెట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంగ్లీష్ నాటికల ప్రదర్శన, పాటలు, ముత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ ఇంగ్లీష్ నైట్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో భాష నైపుణ్యాలు పెరుగుతాయని అన్నారు.

ఘనంగా ఫన్ గేమ్ వేడుకలు..

మాంటిస్సోరి పాఠశాలలో నిర్వహించిన ఫన్ గేమ్ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ వేడుకలలో మ్యూజికల్ చైర్స్, వంటి పలు సృజనాత్మకత క్రీడలను నిర్వహించారు. ప్రతి గేమ్ లో విద్యార్థులు తమ ఉత్సాహాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ తరహా ఆటలు విద్యార్థులలో ఆత్మవి శ్వాసం, వ్యక్తిగత అభివృద్ధి వంటి లక్షణాలు విద్యార్థుల్లో వెలికి తీయబడతాయన్నారు. ఈ వేడుకల విజయవంతం కోసం కృషి చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులకు పాఠశాల డైరెక్టర్ కె. యస్. వి. రవి ప్రకాశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





కొత్త సంవత్సరం వేడుకలపై ..

పోలీసుల సూచనలు విధిగా పాటించాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను పోలీస్‌లసూచనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బం దులు కల్పించ కుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాస రావు ప్రజలకు సూచించారు.జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను పురస్క రించుకొని ట్రాఫిక్, లా అండ్‌ఆర్డర్ పోలీసుల ముందు జాగ్రత్త చర్యలో భాగ ంగా అప్రమత్తమై పక్క కార్యాచరణతో విధులలో ఉంటారని, నూతన సంవ త్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎక్కడ కూడా పోలీస్ అనుమతి లేకుండా ప్రజలను భయాందోలనకు గురిఅయ్యే విధంగా లిక్రాకర్స్ " ఆర్.కె స్ట్రా " సౌండ్సిస్టమ్, లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె) ఏర్పాట్లు నిషేధించడం జరిగిందని, వృద్దులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్న వారికి ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు..

జిల్లా పరిధిలోని గద్వాల్ పట్టణం, అయిజ, శాంతి నగర్, అలంపూర్, ఎర్రవల్లి పట్టణలతో పాటు మండల కేంద్రాలలో పోలీస్ అధికారులు సిబ్బంది విధులలో ఉంటారని, గ్రామీణ ప్రాంతాలలో రాత్రంతా బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ గస్తీ నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనా దారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత ఆనందం వేడుకల పేరుతో మద్యం సేవించి మత్తులో రోడ్లపై వేగంగా ఇష్టారాజ్యాంగా వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మైనర్ లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు అవుతాయని ఎస్పీ సూచి ంచారు. జిల్లా లోని ప్రధాన పట్టణాల కూడళ్లలో ట్రాఫిక్ నియమాలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపరచడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రధాన జంక్షన్లలో డ్రంకెన్ డ్రైవ్ , రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

స్పెషల్ పార్టీలు..

డిసెంబరు 31 వ తేది నాడు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పా టు చేసి వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నామని. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫీ, వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు.

పోలీస్‌ల సూచనలు..

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం. మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. పట్టుబడితే కేసులునమోదు చేయడం జరుగుతుంది. త్రిబుల్ రైడింగ్, సైలెన్స ర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయనున్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లావ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ,స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు. పై ఆంక్షలను ఎవరైనా అతిక్రమించిన ప్రజల దృష్టికి వస్తే డయల్ -100 కు సమచారం అందించాలని తక్షణమే స్పందించి వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చ రించారు. ఈ వేడుకలు ప్రజలు తమ ఇండ్లలో కుటుంబ సభ్యులతో ప్రశా ంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశీస్తూ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తరుగు పేరుతో దోపిడీ

• బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పుల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. సోమవారం అయిజ మండలం ఉప్పలలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుగు పేరుతో రైతులను కాంగ్రెస్ నాయకులు పీల్చి పిప్పి చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, సివిల్ సప్లై డీఎం బస్తాకు 40 కేజీలు కాంట పట్టాలని చాలా క్లియర్‌గా చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇక్కడున్న అధికారులు కాంగ్రెస్ నాయకులకు వంతపడుతూ బస్తాకు కేజిన్నర వడ్లను తీసుకోవడం దుర్మార్గం అన్నారు. ఖాళీ బస్తాను తూకమేసి చూస్తే 480 గ్రా ములు ఉందని, అంటే ఈ లెక్కన బస్తాకు 800 గ్రాముల వడ్లను అదనంగా తీసుకోవడం దారుణమని అన్నారు. తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు గన్నీ బ్యాగులు కూడా ఇవ్వలేకపోతున్నారని. అకాల వర్షాలు వస్తే రైతు నాశనం అయ్యే పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా ఇక్కడున్న అగ్రికల్చర్ ఏఈఓ కొంతమంది కాంగ్రెస్ నాయకులకు వంత పాడు తూ మైచర్ ఎక్కువగా ఉన్న కంటా వేసి లారీలకు ఎక్కించి పంపించడం దుర్మార్గమాన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ వీటిపైన ఎంక్వయిరీ చేసి అదనంగా తీసుకున్న వడ్లను రికవరీ చేసి అధికారులపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్తాలి, మాధవ్ రైతులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని పూడూరు గ్రామ శివారులో ఉన్న గోదాంలలో ప్రత్యక్షంగా పరోక్షంగా 2000 మందికి ఉపాధి కల్పిస్తుందని, అట్లాంటి వాటిని ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్థానిక హమాలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సోమవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ) లక్ష్మీనారాయణని కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో చుట్టుపక్కల గ్రామాలలో డబ్బులు వసూలు చేసి ఉపాధి కల్పిస్తామన్న యాజమాన్యం వేరొకరికి విక్రయించాక స్థానిక రాజకీయ కారణాలతో సమస్యలు సృష్టిస్తే ఏడు సంవత్సరాల తర్వాత చట్టపరంగా అన్నిటిని దాటుకొని ప్రారంభమైన తర్వాత స్థానికంగా ఉన్న హమాలీలు , లారీ డ్రైవర్, క్లీనర్లు ఉపాధి దొరికిందన్న సంతోషంలో ఉండగా మళ్లీ అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, జిల్లాలోనే అత్యధికంగా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న గోదాంలలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి, ప్రేమ్ రాజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ధరూరులో నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - ధరూర్

ధరూరు మండలంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జీ డప్పు స్వామి మాదిగ సోమవారం ధరూరు మండల కేంద్రంలో నూతన కమిటీని వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీవై రామన్న మాదిగ , గౌరవ జిల్లా అధ్యక్షులు డ్యామ్ వెంకటన్న మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతరేవుల ఆంజనేయులు మాదిగ, రాములు మాదిగ, రంగస్వామి మాదిగ, దేవదాస్ మాదిగ , ధరూర్ దేవదాస్ మాదిగ , చరణ్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా వేంకటప్ప మాదిగ , ఉపాధ్యక్షులుగా నరసింహులు మాదిగ, సంకటి నాగరాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి శంకర్ మాదిగ , సహాయ కార్యదర్శి అంజి మాదిగ , ఆంజనేయులు మాదిగ , ప్రచార కార్యదర్శిగా పరశురాం మాదిగ , బుడ్డ పరిష మాదిగ, సలహాదారులుగా పెద్ద కర్రన్న మాదిగ , గౌరవ అధ్యక్షులుగా దేవదాస్ మాదిగ , సాయిలు మాదిగ , ఆంజనేయులు మాదిగ , దేవదాసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

లక్షలడప్పులు వెయ్యి.. గొంతుకల కార్యక్రమాన్ని.. విజయవంతం చేద్దాం

• జిల్లా అధ్యక్షుడు నీలహరి చరణ్ మాదిగ , సలహాదారుడు డ్యాం వెంకటన్న మాదిగ



నవతెలంగాణ - గట్టు

ఫిబ్రవరి 3న లక్షల డప్పులు.. వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని జిల్లా అధ్యక్షుడు నీలహరి చరణ్ మాదిగ , సలహాదారుడు డ్యాం వెంకటన్న మాదిగలు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మండల నూతన కమిటీని గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మండల నూతన కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు నీలహరి చరణ్ మాదిగ , సలహాదారుడు డ్యాం వెంకటన్న మాదిగ, జిల్లా కమిటీ నాయకులు హాజరై లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మండల నూ తన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి మూడవ తేదీన హైదరాబాద్ లో నిర్వహించ బోయే అంబేద్కర్ సచివాలయం ముందు చేపట్టబోయే లక్ష డప్పులు,వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని మండల తరపున విజయవంతం చేస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించడమే తమ లక్ష్యం అని అన్నారు. లక్ష డబ్బులు వెయ్యి గుంతకల్లు మండల నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా గట్టు నరసింహ, ఉపాధ్యక్షులుగా మిట్టదొడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గట్టు చిన్నన్న, కోశాధికారిగా చంద్రయ్య, గౌరవ అధ్యక్షులు మిట్టదొడ్డి ఇమ్మానియేలు, బలిగెర ముక్కేరయ్య, చాగదోనే తిమ్మప్ప, ఎంజి నర్సింహులు మాచర్ల, డేవిడ్ మాచర్ల ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేప ట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమపరిధిలో ఉంటే వెంటనే పరిష్క రించాలని, , లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం (65) ఫిర్యాదులు అందాయని, వచ్చిన దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగ్ రావు, లక్ష్మి నారాయణ, వివిధ శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా కోర్సుల్లోని పరిజ్ఞానం..

రైతులకు ఉపయోగపడాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డిప్లొమా కోర్సుల్లో నేర్చుకున్న పరిజ్ఞానం రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్- దేశీ 2022-23 ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించే డీలర్లకు వాటి అవసరం, వినియోగంపై శాస్త్రీయమైన అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 48 వారాల పాటు డిప్లొమా కోర్సును కేంద్ర వ్యవసాయ శాఖ ద్వారా అందించడం జరిగిందన్నారు. విత్తనాల డీలర్లు రైతులతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని, వారికి కొత్త వ్యవసాయ పద్ధతులు,ఎరువుల వాడకం, టెక్నాలజీ ఉపయోగం, పంటలకు సంక్రమించే రోగాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఎరువుల రసాయన రచన (కెమికల్స్) వాటి వాడకం విధానం స్పష్టంగా వివరించాలని, ఎంత పరిమాణంలో ఎరువులు వాడాలో, వాటి ప్రక్రియలు ఏ విధంగా ఉంటాయో రైతులకు వివరిం చాలన్నారు. డీలర్లు అనుభవంతో పాటు శాస్త్రీయ కారణా లతో రైతులకు వివరంగా మంచి సలహాలు చెప్పగలిగితే ఉత్తమమైన ఫలితాలు వస్తాయని, రైతులకు మెరుగైన సేవ చేసినట్లవుతుందన్నారు. రైతులకు పంట వివిధీకరణ, ప్రత్యేకంగా ఆయిల్ పామ్ సాగు, అధిక దిగుబడులు, ఆదాయం వచ్చే ఇతర పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. డీలర్లు ఎరువులు, పురుగు మందుల వాడకంపై సందేహాలు ఉంటే మండల స్థాయి వ్యవసాయ అధికారులతో తెలుసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సలహాలు అందించాలన్నారు. అనంతరం శిక్షణలో భాగంగా డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న 38 మంది డీలర్లకు సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఉద్యాన శాఖ అధికారి అక్బర్ భాషా, వ్యవసాయ సహాయ సంచారకులు సంగీత లక్ష్మి, రమేష్ బాబు, టెక్నికల్ ఎ.ఓ జనార్దన్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై మతోన్మాద దాడులను ఖండించండి : సీఐటీయూ





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల /గట్టు

దళితులపై నిరంతరం దాడులకు పాల్పడుతున్న మతోన్మాదుల అరాచకాలను కార్మిక వర్గం ముక్త కంఠంతో ఖండించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అంబేద్కర్ చౌర స్తాలో , గట్టులో జరిగిన నిరసన కార్యక్రమంలో వేర్వేరుగా వారు పాల్గొని మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో పని చేస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన రాములు అనే ప్రధానోపాధ్యాయుడిపై కొంతమంది మతోన్మాదులు మూకుమ్మడిగా దాడి చేయడాన్ని తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా విద్యార్థికి విద్యాబుద్ధులు నేర్పే క్రమంలో జరిగిన చిన్న విషయాన్ని ఆసరాగా చేసుకుని సోషల్ మీడియాలో ప్రధానోపా ధ్యాయుడిపై సామాజిక మాధ్యమాలలో విపరీతంగా పోస్టులు పెట్టి విద్వేషాలు సృష్టించారని విమర్శి ంచారు. అంత టితో ఆగకుండా పాఠశాల పైకి వచ్చి రాములుపై దాడి చేశారని, క్షమాపణ చెప్పినా వినకుండా విద్యార్థుల కాళ్ల మొక్కించారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఏమైనా పొరపాట్లు జరిగితే విద్యాశాఖ, పోలీస్ శాఖ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి, అంతేగాని ఈ విధంగా మూకుమ్మడి దాడులు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. గతంలో కూడా నిజామాబాద్‌లో శాస్త్రీయ భావాలను బోధిస్తున్న ఉపాధ్యాయుడిపై మతోన్మాదులు దాడి చేసి ఊరేగించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత రాజ్యాంగంపై చట్టాలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని మతోన్మాదులే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి మూఖ దాడులు ఎన్నటికీ క్షమించరానివని, ఇలాంటి వాటిని ఉపేక్షిస్తూ, కూర్చుంటే సమాజంలోని అన్ని వర్గాలకు ఇలాంటి విధానాలనే విస్తరిస్తారని హెచ్చ రించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు మైనారిటీలపై దాడులు పెరిగాయని చెప్పడానికి ఇలాంటి సంఘటనలే నిదర్శనం అని అన్నారు. దళిత ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేసిన మతోన్మాదులను వెంటనే అరెస్టు చేసి చట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మతోన్మాదులు చేస్తున్న ఈ అప్రజాస్వామిక, అలౌకిక విధానాలను ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు తీవ్రంగా ఖండించి సదరు ప్రధానోపాధ్యాయుడికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల మండల కన్వీనర్ రాజేష్ , డీవైఎఫ్ఐ నాయకులు ఉప్పేర్ అంజి , కార్మికులు రఘు , మురళీ , మాధవి , ఆసియా , గోవిందు , శాంతన్న , గోవిందు రాజు , ఆంజనేయులు , జయన్న , చంద్రు, నర్సిములు , స్వామి తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగజంగాలకు ప్రభుత్వ పథకాలు అందించాలి

• జిల్లా మాజీ అధ్యక్షులు సిరిగిరి కృష్ణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ సంక్షేమ పథకాలను బేడ బుడగ జంగాలకు అందించాలని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి మాజీ జిల్లా అధ్యక్షులు సిరిగిరి కృష్ణ అన్నారు. సోమవారం బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కు పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బేడ బుడగ జంగాలను అన్ని రంగాల్లో అణగదొక్కారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ పాలకులు బేడ బుడగ జంగం జాతిని విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో అనగదొక్కయన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు బేడ బుడగ జంగాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బేడ బుడగ జంగం జాతి మేల్కొని మనం ఉద్యమం పోరాటంతో ప్రభుత్వం నుంచి వచ్చే 6 పథకాలను అందుకోవాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఉన్న మన హక్కులను మన వాటను దక్కించుకోవాలని, మన పిల్లలను మనం విద్యావంతులుగా తీర్చిదిద్దుకున్న నాడే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లని అన్నారు. బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి స్థాపించి 23 సంవత్సరాలు కావస్తుందని, ఈ హక్కుల పోరాట సమితి దేశ వ్యాప్తంగా తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక , మహారాష్ట్ర రాష్ట్రాలలో జాతి బలోపేతం చేసుకున్నామన్నారు. ఇకనుంచి ఎంతో ఐక్యమత్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో జాతిని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తో బేడ బుడగ జంగాలు కు 7శాతం వాటా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం, ఆల్ ఇండియా అధ్యక్షుడు కోడిగంటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిగిరి దేవరాజు, జోగులాంబ గద్వాల జిల్లా గౌరవ అధ్యక్షులు సోమన్న, జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప , జిల్లావర్కింగ్ అధ్యక్షుడు బయలు పాటి బసన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న నరసమ్మ భర్త నరసింహ ఈ నెల 29న సాయంత్రం 5గంటల ప్రాంతంలో బయటికి వెళ్లాడు. ఇంతవరకు ఆయన ఇంటికి రాలేదని భార్య తెలిపారు. భర్త ఆచూకీ కోసం మల్దకల్ నలుమూలల వెతికిన ఆచూకీ ఇంతవరకు లభించలేదని తెలిపారు. ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి ఎక్కడైనా కనిపించినచో సెల్. 9346845302, 7286830486. సమాచారం ఇవ్వాలని కోరారు. నర్సింహ ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.



విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

• గిఫ్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజారామ్‌బాలరాజ్



నవ తెలంగాణ - గట్టు

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని గిఫ్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజారామ్ బాలరాజ్ అన్నారు. మండలంలోని పెంచికలపాడు గ్రామంలో ఎల్ టీ ఐ మింట్రీ సమస్త ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డూప్యుటీ ప్రాజెక్టు మేనేజర్ రాజారాం బాలరాజ్ మాట్లాడుతూ చదువుకుంటూనే విద్యార్థులకు భవిష్యత్ గ్రామస్థాయి నుంచి దేశం గర్వించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా వెళ్లి 100శాతం హాజరు శాతం ఉండాలని విద్యార్థులు క్లాసులకు క్రమం తప్పకుండా వెళ్లాలని అన్నారు. గ్రామంలో ఉన్న విద్యార్థులకు బస్సు సదుపాయం లేనందువలన విద్యార్థులు కాలినడకకు నడుచుకుంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా ఎల్ టీ ఐ మైండ్ ట్రీ సంస్థ సహకారంతో భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో పెంచికలపాడు గ్రామంలో 7 మంది నిరుపేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. తుమ్మల చెరువు గ్రామంలో 12మంది నిరుపేద విద్యా ర్థులకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో పెంచికల పాడు పంచాయతీ కార్యదర్శి ఫిరోజ్, పాఠశాల ఉపాధ్యాయులు జయసింహ చారి, రమేష్, జ్యోతి హెూటల్ నర్సింలు,వడ్ల వీరేష్,శివప్ప నర్సింహులు అంగన్వాడీ టీచర్లు ఇందిరమ్మ, సుజాత తుమ్మల చెరువు పంచాయతీ కార్యదర్శి గోపాల్ , తుమ్మల చెరువు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను .. ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నవతెలంగాణ దినపత్రిక -2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యర్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి, సీనియర్ నాయకులు విక్రమసింహ రెడ్డి, కురుమన్న, విశ్వనాధ్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ఇన్చార్జి తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఐజీ తనిఖీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీలో భాగంగా చీఫ్ ఆఫీస్ నుంచి వచ్చిన రాష్ట్ర రైల్వే అండ్ రోడ్డు భద్రత ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) కె .రమేష్ నాయుడు సోమవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో బాగంగా జిల్లాలో ఈ సంవత్సరానికి సంబంధించిన క్రైమ్ వివరాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాలకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించి, అనుసరించవలసిన విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐజీ కార్యాలయ సిబ్బంది తో వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకొని వారితో మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడం చాలా ముఖ్యం అని, రికార్డుల నిర్వహణలో సరైన విధానాలు పాటించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, ఇది బాధ్యతాయుత పరిపాలనకు దోహదం చేస్తుందని వివరించారు. ఉద్యోగులు తమ విధుల పట్ల నిబద్ధత చూపించాలనీ ,సిబ్బంది సర్వీస్‌కు సంబంధించి ఏలాంటి సమస్యలు తలెత్తకుండా రికార్డు నిర్వహణ ఉండాలనీ, రికార్డుల నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలని , ముఖ్యమైన రికార్డులను డిజిటలైజేషన్ చేసి భద్రంగా ఉంచడం అవసరం అని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయ రికార్డుల నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై అధ్యయనం

• కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎస్సీ ఉప-కులాల వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డా. షమీమ్‌అఖ్తర్ ఈ నెల 31 న (మంగళ వారం) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు విచ్చేసి ఎస్సీ కులాల వర్గీకరణపై అధ్యయనం చేయనున్నారని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని అన్ని ఎస్సీ కుల సంఘాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న కులసంఘాల నాయకులు, ప్రజా ప్రతి నిధులు మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హాజరై కుల వర్గీకరణ అధ్యయనంపై తమ విజ్ఞాపనలను రాతపూర్వకంగా సమర్పించుకోవాలని కలెక్టర్ సూచించారు.

నేటినుంచి వాలీబాల్ టోర్నీ

నవ తెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలోని పెద్దమనుషుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్‌ను ఈ నెల 31నుంచి రెండో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సోమవారం ప్రకటన తెలిపారు. మొదటి బహుమతిగా రూ.50 వేలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య , రెండవ బహుమతిని గట్టు మాజీ సర్పంచ్ ధన లక్ష్మి కృష్ణమూర్తి రూ.30లు, మూడో బహుమతి జంషేడ్ ఆనంద్ కాంగ్రెం నాయ కులు రూ.20 వేలు, నాలుగో బహుమతి బాలకృష్ణ నాయు డు కాంగ్రెస్ నాయకులు రూ. 10,000లను విజేతలకు అందజేస్తున్నట్లు ఆయన తెలి పారు. అన్న దానం దాత మాచర్ల గ్రామానికి చెందిన అంగడి మౌలాలీ గౌడ్ దాత డీలర్ ప్రభుదాస్ మాచర్ల గ్రామానికి చెందిన మేనేజ్మెంట్ సీల్డ్ దాత మాచర్ల లక్ష్మణ్ చేస్తున్నట్లు తెలిపారు. మెథోడిస్ట్ చర్చ్ దగ్గర క్రీడాకారులు చేరుకోవాలని కోరారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అనిల్ రెడ్డి..

• కాంగ్రెస్ నాయకులు పాతర్ల తిరుపతయ్య



నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్న బలహీన వర్గాల ఆశాజ్యోతి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు పాతర్ల తిరుపతయ్య అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన సల్వాది జంగమ్మ(50) అకస్మాత్తుగా మృతి చెందారు. తిమ్మన్నపల్లి కాంగ్రెస్ నాయకులు పాతర్ల తిరుపతయ్య ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తల సాని అనిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తనవంతు సహాయంగా కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేలు మృతురాలి కుటుంబానికి అందజేశారు.అదేవిధంగా మండలంలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలే ఎల్లమ్మ(55) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు. జననేత.. జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం రూ.5వేలు, మాజీ ఉప్ప సర్పంచ్ కృష్ణా రెడ్డి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి తక్షిన సహాయం 2వేలు మొత్తం రూ.7వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఫీస్ బాలకృష్ణ, గోరెంక నర్సింహ్మా సల్వాది శేఖర్, బాషమోని శ్యాం, బాషమోని రామంజనేయులు, జిడ్డు కృష్ణ, జిడ్డు వెంకటయ్య, జిడ్డు రమేష్, జిడ్డు జంగయ్య, జిడ్డు మహేష్, జిడ్డు నర్సింహ్మా, సత్యనారాయణ, మాజీ ఉప్ప సర్పంచ్ చంద్రయ్య, నర్సింహా, లింగమయ్య, మల్లేష్, జైపాల్, సైదులు, మహేష్, జంగయ్య, మహేష్, మైసైయ్య, గణేష్, జెలల్, ఆనందం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గొల్లోనిపల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని వినతి..



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ గొల్లోనిపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని గ్రామ యువకులు సోమవారం తహసీల్దార్ కార్తీక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గిరిజన తండాను కలపకుండా 400 నుంచి 500 ఓటర్లు కలిగిన గోల్లోనిపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతిలో పేర్కొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో సోమవారం బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి 23వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బేడ బుడగ జంగం హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మల్లికార్జున్ ఆధ్వర్యంలో రాష్ట్ర బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిడుగొండ కృష్ణయ్య జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం సుభాష్, యూత్ అధ్యక్షులు గడ్డం సహదేవుడు కోశాధికారి గడ్డం కుమార్, గడ్డం యాదగిరి, గడ్డం వెంకటేష్, ధూపం రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10గంటలకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థల ముఖ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు పరశురాం సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, డప్పు కళాకారుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మద్యం సేవించి రోడ్లపైకి వస్తే కేసులు : ఎస్ఐ

నవతెలంగాణ - తిమ్మాజీపేట



నూతన సంవత్సర వేడుకలు శృతి మించకుండా జరుపుకోవాలని ఎస్ఐ నరేందర్ రెడ్డి సూచించారు. డిసెంబర్ 31న నూతన సంవత్స రం వేడుకలపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ఎస్సై తెలిపారు. తిమ్మాజిపేటలో మండలంలో డీజేలకు అనుమతి లేదని మద్యం సేవించి రోడ్లపైకి, వస్తే డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. పోలీసులకు సహకరించి వేడుకలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లపైకి వచ్చి న్యూసెన్స్ చేయవద్దంటూ మందు బాబులకు వార్నింగ్ ఇచ్చారు.

ప్రభుత్వాలు మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

• జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు చెల్లపాటి రాజమౌళి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



ప్రభుత్వాలు మాదిరకు వర్గీకరణ విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, మందకృష్ణ మాదిగ 30ఏళ్ల పోరాట ఫలితంగా స్పష్టమైన తీర్పునిచ్చిందని ప్రభుత్వాలు అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు చెల్లపాటి రాజమౌళి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు వర్గీకరణ చేస్తామని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాయని, కమిషన్లు, సర్వేల పేరుతో కాలయాపన చేసి మాదిగల వర్గీకరణకు అన్యాయం చేసి పబ్బం కడుపుకున్నారని దుయ్యబట్టారు.ఉషా కమిషన్ మేహనే సాక్ష్యమన్నారు. మాదిగ ఉపకులాలు ఏర్పాటు చేసి ఏబీసీడీలుగా వర్గీకరించి మాదిగలకు విద్యా, వైద్యం, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ 30ఏళ్ల నుంచి అలుపెరుగని పోరాటం చేశారన్నారు. వాటి ఫలితంగానే న్యాయస్థానం ఉప కులాల వర్గీకరణ చట్టం చేయాలని తీర్పును కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. ఏది చేసిన జాతి ప్రయోజన కోసం చేశారని, అందుకోసం మనమంతా ఐక్యంగా ఉండి వర్గీకరణ చట్టం అమలు అయ్యేవరకు ఆయన బాటలో నడవాలన్నారు. ఫిబ్రవరి నెలలో హైదరాబాదులో జరిగే వెయ్యి గొంతుకలు-లక్ష డప్పుల కార్యక్రమాన్ని అందరం సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

అనారోగ్య బాధితునికి పరామర్శ..

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన జల్లెళ్ల యాదయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. గ్రామానికి చెందిన యువ నాయకులు ముక్తాల రమేష్ యాదయ్యను సోమవారం పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అవసరమైన మేరా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానమోని కృష్ణయ్య, బాబా, బొచ్చు బాలరాజు, హరికృష్ణ, రాజు, రాజు గౌడ్, పీఎం.రమేష్ గౌడ్, మహేష్ ముదిరాజ్, నర్సింహ, కె.శేఖర్, అనీఫ్, దుబ్బ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

స్వార్థ రహిత సమాజం కోసం రాజకీయాల్లోకి..

• సామాజిక న్యాయం జరగాలి అది స్వచ్ఛమైన రాజకీయాల ద్వారానే సాధ్యం
• ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే అభివృద్ధి పనులకు పెద్దపీట
• ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం
• త్వరలోనే భరోసా, రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లోకి
• ప్రగల్భాలు కాదు.. పనిచేసే నాయకులను ప్రజలు ఆశీర్వదిస్తారు



నాలుగు గోడల మధ్య ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్ది ఆరోగ్యమైన సమాజ స్థాపన కోసమే ముందు విద్యారంగాన్ని ఎంచుకున్నాను. ఆతర్వాత విస్తృతమైన ప్రజా సేవ చేయాలంటే ప్రత్యక్ష రాజకీయాల ద్వారానే సాధ్యమని నమ్మి రాజకీయ రంగాన్ని ఎంచుకున్నాను. సామాజిక న్యాయం స్వచ్ఛమైన రాజకీయాల ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి మొదట ఎమ్మెల్సీగా ఆతర్వాత ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచాను. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసి తీరుతుంది. త్వరలోనే రైతు భరోసా, రుణమాఫీతో పాటు ఫించన్లు, మహిళలకు ఆర్థిక సహాయం తదితర వాటిని తమ ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుకుంటుంది. ప్రగల్భాలు కాదు.. పనిచేసే నాయకులనే ప్రజలు ఆశీర్వదిస్తారని కల్వకుర్తి ఎమ్మెల్యే ప్రముఖ విద్యావేత్త కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన తర్వాత ఆయన సోమవారం నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి

నవ : మీరు ఉన్నతమైన విద్యారంగాన్ని వదలి రాజకీయాలలోకి రావడానికి కారణం ఏమిటి?

కసిరెడ్డి : నేను విస్తృతమైన ప్రజాసేవ ద్వారా బడుగులు బలహీన వర్గాలకు సమన్యాయం చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల ద్వారానే ప్రజలకు దగ్గరుండి ప్రత్యక్షంగా సేవ చేసే అవకాశం ఉంటుంది. పడిపోతున్న రాజకీయ విలువలను పునరుద్ధరణ చేయాలనే లక్ష్యం నాలో ఉంది. పట్టణాలు, సుదూర గ్రామాలు అనే తేడా లేకుండా ప్రతి ఆవాసానికి అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాను.

నవ : అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి కదా మీరేమంటారు?

కసిరెడ్డి : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి పనులు తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉంది. ప్రతి పక్షాలు ఎంత విమర్శలు చేసినా ప్రజలు మావైపే ఉన్నారు. రెండు లక్షల రుణమాఫిని చేసి ప్రజల గుండెల్లో చోటు సంపాదిస్తాం. రైతు భరోసా సైతం అందచేస్తాం. ఇక ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుందన్న విషయం ప్రతిపక్షాలకు కనిపించడం లేదా.. బీమా కింద రూ.10లక్షలు ఇస్తున్న విషయం నాయకులంటే వాటిని ఉపయోగించుకుంటున్న లబ్ధిదారులకే బాగా తెలుసు.

నవ : నియోజకవర్గ అభివృద్ధి కోసం మీరు ఇప్పటి వరకు చేసి కృషి వివరిస్తారా?

కసిరెడ్డి : నేను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే ఎమ్మెల్యే చేయాల్సిన పనులు కొంతమేరకు చేశాను. అప్పుడు మిగిలి ఉన్న పనులు ఇప్పుడు పూర్తి చేస్తున్నాను. కేఎల్ఐ ద్వారా నియోజకవర్గం మొత్తం నీళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నాను. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ బిల్లులు రూ. 50 కోట్లు రైతులకు అందించాం. మాద్గులకు సాగునీరు వస్తోంది. సాగునీరు అందించడంలోనూ.. బీఆర్ఎస్ రాజకీయాలు చేయడం సరికాదు. అది వారి విజ్ఞతకే వదలిపెడుతున్నాం. పాలమూరు-రంగారెడ్డి ద్వారా మిగితా లక్ష ఎకరాలకు సాగునీరు వస్తోందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. నియోజకవర్గంలో రవాణా కోసం అసౌకర్యంగా ఉన్న రోడ్ల కోసం రూ.204 కోట్లు విడదల చేయించాం. సీసీ రోడ్ల కోసం ఇప్పటికే రూ.40 కోట్లు ఖర్చు చేసి రోడ్డు పనులు పూర్తి చేశాం.సాగునీటి సమస్య రాకుండా 1500 యూనిట్లు స్ప్రింక్లర్‌లు మంజూరు చేసి రైతులకు అందజేశాం. ఆమన్‌గల్‌లో ఆస్పత్రి నిర్మాణ పనులు నడుస్తున్నాయి. త్వరలోనే రెండు పడకల నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం. విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రూ.125 కోట్లతో నిర్మిస్తున్నాం. ఇక సీఎంఆర్ఎఫ్ కోసం ఇప్పటికే సుమారు రూ.2కోట్లకు పైగానే బాధితులకు అందజేశాం.

నవ : రాజకీయ రంగం మీకు ఎలా అనిపిస్తోంది?

కసిరెడ్డి : నేను 35 ఏళ్ల పాటు విద్యారంగంలో పని చేశాను. ఎలాంటి తప్పులు చేయవద్దని నేను విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పాను. అక్కడి నుండే సచ్ఛీలత ప్రతి ఒక్కరు వంట బట్టుకోవాలని చెబుతూ వచ్చాను. విద్య రంగంలో ఎలాగైతే నీతి, నిజాయితీ, నిబద్ధతతో ఉన్నామో రాజకీయాలలో సైతం ఆలాగే ఉండాలని కోరుకుంటున్నాను. ఇక్కడ బహులార్థక సేవలు చేయవచ్చున్న ఉద్దేశ్యంతో నేను రాజకీయాలకు రావడానికి కారణమయ్యింది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నేను ఎల్లవేలలా కృషి చేస్తాను.

నవ : మీరు ప్రజలకు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి?

కసిరెడ్డి : తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే చెందాలి. ముఖ్యంగా ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంను ప్రజలే గెలిపించుకోవాలి. ఇతర నాయకులు అంటున్న విమర్శల వల్ల అపోహలకు గురికావద్దు. మీకు పనిచేస్తున్న నాయకులను ప్రజలే ఆశీర్వదించాలని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రాధాన్యత క్రమంగా ఇచ్చిన హామీలను అమలు చేసితీరుతామని ప్రజలు గమనంలో ఉంచుకోవాలి.

శతాబ్ది ఉత్సవాలకు బయలుదేరిన సీపీఐ నాయకులు



నవతెలంగాణ - తెలకపల్లి

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరాలోకి అడుగిడుతున్న సందర్భంలో నల్లగొండ పట్టణంలో సోమవారం జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలకు తెలకపల్లి మండలం నుంచి సీపీఐ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించినట్లు చెప్పారు. పార్టీ ఆవిర్భావం తర్వాత ఆదిలోనే పార్టీని భూస్థాపితం చేయడానికి ఆనాటి బుర్జువ నాయకులు కుట్రలు చేసి నాయకులను జైలలో జైళ్లలోపెట్టినట్లు చెప్పారు. అయినా మొక్కవోని దీక్షతో పార్టీని ముందుకు తీసుకువెళ్లి స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పార్టీ నాయకులు పనిచేసినట్లు తెలిపారు. నాటి నైజాం నవాబుకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించిన ఘనత సీపీఐకి ఉందన్నారు. ఆ ఉద్యమంలో 4500 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు తమ ప్రాణాలను పోగొట్టుకున్నట్లు చెప్పారు. దున్నే వాడికి భూమి కావాలని జరిగిన పోరాటంలో లక్ష ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచిన ఘనత ఆనాడు కమ్యూనిస్టులకే ఉందన్నారు. అనంతరం ఏర్పడిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు. అప్పట్లో ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని రేగుమాన్ గడ్డ నుంచి హైదరాబాదు వరకు కమ్యూనిస్టులు పాదయాత్ర చేసి అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ.రామారావు దృష్టికి తీసుకుపోయారన్నారు.ఆ ఫలితంగానే నేడు కేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందుతుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర చాలా కీలకమైందన్నారు. జాతీయ పార్టీగా ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం చేసిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ 100 సంవత్సరాల కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఏడాది పొడవునా కొనసాగనున్న శతాబ్ది ఉత్సవాలను ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్టీ అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు సూర్య శంకర్ గౌడ్, ఏఐవైఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు దేశామోని ఆంజనేయులు, నరేష్, బాల స్వామి, బుచ్చయ్యతో పాటు భారీగా కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.



ఇందిరమ్మ ఇంటింటి సర్వే

నవతెలంగాణ-కోడేరు

ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో భాగంగా సోమవారం వడ్డేవాడలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ కె.రాధ, కె.రామ లక్ష్మణ్, కోడేరు మండల, గ్రామ సెక్రెటరీ రవితేజ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, గ్రామ సిబ్బంది రాజమౌళి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

• మండల సోషల్ ఫోరమ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, అజ్మత్

నవతెలంగాణ-కుల్కచర్ల

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మం డల సోషల్ ఫోరమ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంక టేష్, అజ్మత్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిష త్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ పరీక్షను మండల సోషల్ ఫోరమ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, అజ్మత్‌లు నిర్వ హించారు.

న్యూ ఇయర్ వేడుకలకు సిద్ధమవుతున్న కేకులు





నవతెలంగాణ-పరిగి

న్యూ ఇయర్ అనగానే మనకు గుర్తుకొచ్చేది నోరూరించే రకరకాల కేకులు. డిసెంబర్ 31న అర్ధరాత్రి 12 గంటలకు పాత సంవత్సరానికి వీడి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో కేకులు కట్ చేయడం ఆనవాయితీ కావడంతో పరిగి పట్టణ కేంద్రంలో కేకుల తయారీ ఊపు అందుకుంది. పరిగి పట్టణ కేంద్రం కావడంతో పరిగి పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు, పరిగి పట్టణ వాసు భారీఎత్తులో కేకులను కొనుగోలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం దాదాపుగా 10వేల కేకులు పరిగి మార్కెట్‌లో వ్యాపారులు విక్రయిస్తారు. పట్టణ కేంద్రంలోని కరాచీ బేకరీ, దిబేక్‌హౌస్‌లో వినియోగ దారుల అభిరుచులకు తగ్గట్లు రకరకాల కేకులు తయారు చేస్తున్నారు. యువత తమకు కావాల్సిన కేకులను తయారు చేయించు కునేందుకు ముందుగానే ఆర్డర్ ఇస్తున్నారు. దీనితో కేకులకు భారీ డిమాండ్ ఏర్పడింది. గత ఏడాదితో పోలి స్తే ఈసారి కేకుల ధరలు కాస్త పెరిగాయి. కేకు తయారీ కావాల్సిన గుడి సర్కుల ధరలు పెరగ డంతో కేకుల ధరలు 10 శాతం పెరిగాయి. అయినా వినియోగ దా రులు కేకులు కొనేందుకు ఎగబడు తున్నారు.

పరిగి మార్కెట్‌లో లభిస్తున్న వివిధ రకాల కేకులు

పరిగి మార్కెట్‌లో సాదాకేకులు, కూల్ కేకులు, స్ట్రాబెరీ, బటర్ఫ్ బ్యాచ్, పైనాపిల్, చాక్లెట్, వైట్ ఫారెస్ట్, బ్లాక్ ఫారెస్ట్, వెల్వెట్ కేక్, డ్రై ఫ్రూట్ కేక్, పిస్తా కేక్, ఆల్మడ్ హని కేక్, ఇలా అనేక రకాల కేకులు తయారు చేస్తున్నారు. చిన్నారులను, యువతను ఆకట్టుకునేందుకు బటర్ ఫ్లై, టెడ్డీబేర్, ఫోటో కేక్, స్టెప్ కేక్, ఆర్టికల్ కేక్, లెటర్ కేక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేకులు సాదా కేకులు కేజీ 300, కూల్ కేకులు రూ.400 నుండి 800 వరకు లభిస్తున్నాయి.

అందరినీ ఆకట్టుకునేలా వెరైటీ కేకులు



పరిగి పట్టణ కేంద్రంలో ది బేక్ హౌస్ బేకరీని ఏర్పాటు చేసి అందరి నీ ఆకట్టుకునే విధంగా కేక్‌లను తయారు చేస్తున్నాం. మా దగ్గర 450 నుండి 800 వరకు కేకులు లభిస్తున్నాయి. ప్రత్యేకంగా ఎగ్ లెస్ కేకులను కూడా త యారు చేస్తున్నాం. ఈ న్యూ ఇయర్‌కి 100 కిలోల వరకు వివిధ రకాల కేకులు తయారు చేస్తున్నాం. ఆర్డర్ పై కూడా వినియోగదారులకు నచ్చినట్లు కేకులు తయారు చేసి ఇస్తాం. **-హఫీజ్, వ్యాపారి**

వినియోగదారుల అభిరుచులకు తగ్గట్లు కేకులు



9ఏండ్ల నుండి పరిగి పట్ట ణ కేంద్రంలో కరాచీ బేకరీ ఏర్పాటు చేసి వివిధ రకాల కేకులను విక్రయి స్తున్నాం. వినియోగదారుల అభివృద్ధిలకు తగ్గట్లు కేకులు తయారు చేస్తున్నాం. ప్రతి సంవత్సరం దాదాపుగా 2,500 కిలోల కేకులను విక్రయిస్తున్నాం. వినియోగదారులు తమకు కావాల్సిన కేకులను ముందుగానే ఆర్డర్ చేయించు కుంటున్నారు.

-అఫ్రోజ్, వ్యాపారి





